రైతుల అంగీకారంతోనే ల్యాండ్ పూలింగ్

హెచ్ఎండీఏ డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి

మాట్లాడుతున్న హెచ్ఎండీఏ డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి

నర్సాపూర్, జూలై 3: రైతుల అంగీకారంతోనే ల్యాండ్ పూలింగ్ (భూసమీకరణ)చేస్తామని, బలవంతంగా భూమిని తీసుకోమని హెచ్ఎండీఏ డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి అన్నారు. బుధవారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో హెచ్ఎండీఏ అధికారులు ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ నియమ నిబంధనలను రైతులకు తెలియజేసి ల్యాండ్ పూలింగ్‌కు సహకరించాలని కోరారు. హెచ్ఎండీఏ పరిధిలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెయ్యాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భూసమీకరణ పథకం అమలు చేస్తున్నదన్నారు. అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో ప్లాట్లు, నిర్ధారిత వాటాల (60 శాతం భూయజమానులకు, 40 శాతం హెచ్ఎండీఏకు) ప్రకారం అభివృద్ధి చేసి కేటాయిస్తారన్నారు. రహదారులు, మంచినీరు, విద్యుత్తు, ఉద్యానవనాలు, సీవరేజ్ లాంటి ప్రపంచ స్థాయి సౌకర్యాలు కలిగిన హౌసింగ్ ప్లాట్లు రైతులు పొందుతారన్నారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

నర్సాపూర్, జూలై 3: విత్తన, ఎరువుల దుకాణాల డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి ఎమ్.గోవింద్ హెచ్చరించారు. బుధవారం నర్సాపూర్‌లోని ఫర్టిలైజర్లు, విత్తన దుకాణాలు, సొసైటీని తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నాణ్యత, విక్రయాలు పరిశీలించారు. లైసెన్స్ కలిగి ఉండాలని, ఎరువులు పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు రోజు వారి అప్‌డేట్ చేయాలన్నారు. ఏవో దీపిక, ఏఈవో దుర్గాప్రసాద్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, జూలై 3: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య భారతి పాఠశాలలో సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరాగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఓటీపీలు చెప్పి సైబర్ నేరాలకు గురికావద్దని సూచించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, జూలై 3: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైం ఎలా జరుగుతుంది అనే అంశంపై ఎస్సై శంకర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవనీశ్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, లెక్చరర్లు ఉన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రేగోడ్, జూలై 3: మండల కేంద్రంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం రైతువేదికలో మండలంలోని 17 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలలక్ష్మి, ఆర్ఐ ఫిరోజ్, జడ్పీటీసీ యాదగిరి, ఎంపీపీ సరోజన సాయిలు, కిషన్, దిగంబర్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి నారాయణపూర్ విద్యార్థుల ఎంపిక

మెడల్స్ అందుకుంటున్న నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నర్సాపూర్, జూలై 3: మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్‌లో తమ విద్యార్థులు సత్తా చాటారని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ జాదవ్ తెలిపారు. వరునిక 300 మీటర్ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్, జశ్వంత్ 300 మీటర్ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. హెచ్ఎం చంద్రమణి, ఉపాధ్యాయులు నుస్రత్ అభినందించారు. వీళ్లు ఈనెల 7న గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.

ఏడుపాయల ఈవోగా కృష్ణ ప్రసాద్

పాపన్నపేట, జూలై 3: ఏడుపాయల వన దుర్గా మాత ఆలయ ఈవోగా కృష్ణ ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏడుపాయల్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జిగా పని చేసిన వినోద్‌రెడ్డి వేములవాడ ఏసీగా నియమించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755-All

CHANGE OF NAME

★I, MURARKAR CHANDRA MOHAN, S/o. Murarkar Hussainji, R/o. H.No. 5-95/6/102, Padmasri Nivas, Maruti Enclave, Near Nagarjuna School, Chandanagar, Serilingampally (M), K.V.Rangareddy (D), Hyd-50, TS, hereby inform that as per Aadhar My Name is MURARKAR CHANDRAMOHAN, S/o. Murarkar Hussainji and as per Educational Records CHANDRA MOHAN, S/o. Hussain, both Names are belong to me.
NT-Narsa

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

వెల్దుర్తి, జూలై 3: ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని, మానసేవ గొప్పదని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. బస్వాపూర్‌లోని బ్రమరాంభ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద చేగుంటకు చెందిన భూమలింగం గౌడ్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను స్వామి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమేశ్ గౌడ్, సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న స్వామి

సేవలే గుర్తింపునిస్తాయి

- మహిళలు రాజకీయాల్లో రాణించడం హర్షణీయం
- ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం: ఎమ్మెల్యే సునీతారెడ్డికి మెమోంటో అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ఎంపీపీ



వెల్దుర్తి: ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

చేగుంట: దుబ్బాకలో బీ కొండపూర్ మాజీ సర్పంచ్ బాల్‌నర్సింహులును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, సతీశ్‌రెడ్డి, బక్కి వెంకటయ్య సన్మానించారు.



నిజాంపేట: ఎంపీటీసీలకు సన్మానించిన ఎంపీడీవో రాజిరెడ్డి, అధికారులు

నిజాంపేట, జూలై 3: ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపీపీ సిద్ధిరాములు, వైస్ ఎంపీపీ ఇందిరా, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సురేశ్, భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, లహరి కిష్టారెడ్డి, లలిత రవి, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌లకు సన్మానించారు.

ప్రజా సేవే గుర్తింపునిస్తుంది

వెల్దుర్తి, జూలై 3: పదవులు తాత్కాలికమని, ప్రజా సేవే గుర్తింపునిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రజల్లో ఉండి సేవ చేసే వారికి ఎప్పటికీ పట్టం కడతారని, అభివృద్ధికి కృషి చేస్తే పదవులు అవే వస్తాయని వారు తెలిపారు. ఎంపీటీసీలకు కేంద్రం నిధులు, అధికారులు ఇవ్వకపోవడం బాధాకరమని, వారికి నిధుల కోసం ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు.

రామాయంపేట: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘనంగా సన్మానాలు

పాపన్నపేట ఎంపీపీని సన్మానిస్తున్న స్థానిక నాయకులు, అధికారులు

చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు

ప్రతి ఫైల్ ఈ-ఆఫీస్‌లో భద్రం

- 17 శాఖలతో ఈ-ఆఫీస్ ప్రారంభం
- కలెక్టరేట్‌లో పారదర్శక పాలనకు ముందడుగు
- ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఈ-ఆఫీస్
- అన్ని శాఖలకు డిజిటల్ లాగిన్ పాస్ వర్డ్స్ కేటాయింపు
- కలెక్టర్ రాహుల్ రాజ్

జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, జూలై 3 (నమస్తే తెలంగాణ): ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారా సంబంధిత అధికారి డిజిటల్ సంతకంతో తనకు పంపించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ-ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక పాలన దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఫైల్ మాన్యువల్‌గా కాకుండా ఈ ఆఫీస్ ద్వారా రావాలన్నారు. సంబంధిత శాఖల అధికారుల డిజిటల్ సంతకంతో పాటు కలెక్టర్ సంతకం ఉంటుందన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో స్కాన్ చేసి భద్రపరుస్తారన్నారు. దీంతో పరిపాలన సులభతరమవుతుందన్నారు. రెవెన్యూ, వ్యవసాయ, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, సీపీవో, సివిల్ సప్లై, ఎడ్యుకేషన్, మత్య శాఖ, ఉద్యానవన సెరికల్చర్, మెడికల్, మైనార్టీ, పంచాయతీరాజ్, డీఆర్డీవో, స్త్రీ శిశు సంక్షేమం, జీఎం ఇండస్ట్రీస్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఫారెస్ట్, వెటర్నరీ సంబంధించిన శాఖల ఈ ఆఫీస్ ప్రారంభించినట్లు తెలిపారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

బ్యాంకులు లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్వయం సహాయక సంఘాలు రుణాలు అందించడంలో అనుకున్న లక్ష్యాలు సాధించడం అభినందనీయమన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై కంట్రోలర్స్, సంబంధిత శాఖల అధికారి డీఎల్- ఆర్సీ సమావేశం నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.5,351 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులో ప్రాధాన్యతా రంగానికి అత్యధికంగా రూ.4,550 కోట్లు, అప్రాధాన్యతా రంగానికి రూ.802 కోట్లు కేటాయించారు. వ్యవసాయానికి రూ.3,166 కోట్లు, వ్యాపార రంగానికి రూ.1250 కోట్లు, విద్యా రుణాలు, గృహ నిర్మాణానికి రూ.133 కోట్లుగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వివిధ బ్యాంకుల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు వాటి కనుగుణంగా సాధించిన ప్రగతి గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పి.నరసింహమూర్తి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఆర్బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పల్లవి, ఎస్బీఐ ఏజీఎం అరుణ్ జ్యోతి, యూబీఐ వీర రాఘవ, ఏపీజీవీబీ ఉదయ్ కిరణ్, కంట్రోలర్స్ తదితరులు పాల్గొన్నారు.

తన చాంబర్‌లో ఈ-ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు

క్రాప్‌లోన్ క్లియరెన్స్ ఉంటేనే రిజిస్ట్రేషన్

నర్సాపూర్, జూలై 3: భూ రిజిస్ట్రేషన్ కోసం రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే బ్యాంకుల నుంచి క్రాప్‌లోన్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకురావాలని అడుగుతున్నారని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్ తెలిపారు. 99 శాతం మంది రైతులకు క్రాప్‌లోన్ బకాయిలు ఉన్నాయని, దీంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయన్నారు. మొదట్లో కొంత మంది రైతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్లు అడిగారని, ఆ తర్వాత ఎమీ లేకుండానే రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై తహసీల్దార్ కమలాద్రిని వివరణ కోరగా బ్యాంకు నుంచి లోన్లు తీసుకున్న వారికి సంబంధించిన భూమిని వేరే వారికి అమ్మితే రిజిస్ట్రేషన్ చేయమని చెప్పినట్లు తెలిపారు.

ఉచితంగా రేబీస్ నిరోధక టీకాలు

నర్సాపూర్, జూలై 3: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6న పెంపుడు కుక్కలకు నర్సాపూర్‌లోని పశువైద్యశాలలో ఉచితంగా రేబీస్ నిరోధక టీకాలు ఇవ్వనున్నట్లు ఏడీ జనార్దన్‌రావు తెలిపారు. 3 నెలలు దాటిన పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తారన్నారు. ఈ టీకాలను ఏటా వేయించాలని సూచించారు.

రేపు మంజీరా ఐటీఐలో జాబ్ మేళా

రామాయంపేట, జూలై 3: రామాయంపేట మంజీరా ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఏలూరి పండరీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. క్యూకేవ్ టెక్నాలజీ కంపెనీలో ఉద్యోగావకాశాలున్నాయని, ఐటీఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డిజిల్ మెకానిక్, డిప్లమా (ఈసీఈ, ఈఈఈ, మెకానికల్) పూర్తి చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

కలెక్టర్‌తో మున్సిపల్ చైర్మన్

రామాయంపేట, జూలై 3: రామాయంపేట పురపాలిక అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్‌ను చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే రోహిత్ కృషితో గతంలో రూ.20 కోట్లు మంజూరయ్యాయని, అందులోంచి రూ.10.8 కోట్లకు టెండర్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగతా రూ.9.2 కోట్లకు పనులు చేపట్టాలని కోరారు.

నీట్ కౌన్సెలింగ్‌ను వెనక్కి తీసుకోవాలి

నర్సాపూర్, జూలై 3: నీట్ కౌన్సెలింగ్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌వర్ధన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్‌లోని ఏఆర్ఆర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభులింగం, సభ్యులు రవితేజ, నవీన్, మహేశ్, విష్ణు, రాజు పాల్గొన్నారు.

హైమస్ట్ లైట్లు ప్రారంభం

చేగుంట, జూలై 3: గ్రామగ్రామాన హైమస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంటలోని సీఎంఆర్ కాలనీలో ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, స్థానిక నాయకులతో కలిసి బుధవారం హైమస్ట్ లైట్లను ప్రారంభించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

చిలిపిచెడ్: చండూర్‌లో నాటుతున్న మొక్కలను పరిశీలిస్తున్న ఏపీవో శ్యామ్‌కుమార్

చిలిపిచెడ్, జూలై 3: మండలంలోని ఆయా గ్రామాలను ఏపీవో శ్యామ్‌కుమార్ బుధవారం సందర్శించారు. మండలంలోని చండూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో భాగంగా నాటుతున్న మొక్కలను గ్రామ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. ఆయనతో గ్రామ కార్యదర్శి జితేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, కూలీలు ఉన్నారు.

కాట్రియాల ఉన్నత పాఠశాలలో హరితహారం

రామాయంపేట, జూలై 3: మండలంలోని కాట్రియాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహారీ చుట్టూ విద్యార్థులు బుధవారం మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి విద్యార్థి ఒక్కోమొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యతను నిర్వహించాలని హెచ్ఎం గాలయ్య సూచించారు.

మెదక్ తహసీల్ కార్యాలయం తనిఖీ

మెదక్ అర్బన్, జూలై3: మెదక్ తహసీల్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి బుధవారం తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ధరణి, ప్రజావాణి, ఇతర దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి

చేగుంట, జూలై 3: మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో నార్సింగి మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జెప్తిశివునూర్‌లో చర్చి కంపౌండ్ వాల్‌ను వైస్ ఎంపీపీ సుజాతతో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరాం బాబు, నాయకులు నరహరి, మధు తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రహారీకి భూమి పూజ చేస్తున్న జడ్పీటీసీ కృష్ణారెడ్డి

లోక్ అదాలత్‌లో భార్యాభర్తల కేసు రాజీ

లోక్ అదాలత్‌లో భార్యాభర్తలతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, జూలై 3: లోక్ అదాలత్‌లో భార్యాభర్తల కేసులో జూనియర్ సివిల్ జడ్జి అనిత ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, కేసు కొట్టేశారు. బుధవారం నర్సాపూర్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అనిత మాట్లాడుతూ ఓ కేసులో భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు తరుచూ గొడవపడుతూ కేసులు చేసుకుని, కోర్టు చుట్టూ తిరుగుతే సమయం వృథా అవుతుందన్నారు. వారిపై ఉన్న కేసులు తొలిగించి కుటుంబాన్ని కాపాడాలని కోరారని తెలిపారు. వారిపై ఉన్న కేసును పరిశీలించి ఇరువురి సమ్మతితో కేసును రాజీకు దిర్చి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ద్వారా 498 (ఏ) ఐపీసీ కేసును, పీఎల్‌సీ కేసులో ఉన్న ఫిర్యాదును తొలిగించినట్లు జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ ముందంజ

మెదక్, జూలై 3 (నమస్తే తెలంగాణ): సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో ఉంటుందని, 57 వేల సభ్యులున్న ఈ సంస్థ పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నదని రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కలెక్టర్ రాహుల్ రాజ్‌తో సమావేశమయ్యారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా చైర్మన్ లయన్స్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మేనేజ్‌మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు, యాదగిరి, డీజీ శ్రీనివాస్ శర్మ, కైలాసం, దామోదర్ రావు, మద్దెల సత్యనారాయణ, శేషచారి, ప్రభురెడ్డి సుజాత, భాగ్యరేఖ పాల్గొన్నారు.

నూతన న్యాయ, చట్టాల పుస్తకాలు పంపిణీ

మెదక్ అర్బన్, జూలై 3: భారతీయ నూతన చట్టాలు, న్యాయ సంహిత, నాగరిక్ సంహిత, సాక్ష్యా అధినియం పుస్తకాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ బాలస్వామి బుధవారం పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదు

రామాయంపేట, జూలై 3: అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బీజేపీ జిల్లా నాయకులు శంకర్‌గౌడ్, నరేందర్ విమర్శించారు. బుధవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా అభివృద్ధి ఎక్కడికక్కడే ఉందన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం

చిలిపిచెడ్,జూలై 3: మండలంలోని గౌతాపూర్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి చిలిపిచెడ్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మిదుర్గా రెడ్డి బుధవారం రూ.10 వేల విరాళం అందజేశారు. ఆయనతో నాయకులు అంజిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రామకిష్టయ్య, కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నిజాంపేట, జూలై 3: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సౌడ సత్తవ్వ (65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు గౌస్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.